


RNI NO : TELTEL/2023/88524


# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

గురువారం, 25 డిసెంబర్ 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 48

# నూతన సంవత్సరంలో గ్రామాలకు సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు



**హైదరాబాద్ :** నూతన సంవత్సరంలో పల్లెలకు ప్రత్యేక అభివ ృద్ధి నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రామ పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ. 5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ. 10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివ ృద్ధి నిధులు(స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్) కేటాయిస్తామని ప్రకటించారు. శాసన సభ్యులు, ఎంపీలు, మంత్రులతో సంబంధం లేకుండా ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివ ృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం : కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తామని వెల్లడి ంచారు. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివ ృద్ధి చేస్తామన్న సీఎం నూతనంగా ఎన్నికైన సర్పంచిలు గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలని పిలుపునిచ్చారు. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారన్న ఆయన, గ్రామాలు అభివ ృద్ధి చెందినప్పుడే దేశం అభివ ృద్ధి చెందుతుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుందని వివరించారు. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందించారు. ఇక్కడి సమస్యల పరిష్కారానికి తన సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచానన్నారు. ‘ఎన్నికలు ముగిశాయి, ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. తెలంగాణ రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదు”అని సీఎం అన్నారు.

# బాహుబలి రాకెట్

## ప్రయోగం సక్సెస్ మోదీ రియాక్షన్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 24:** శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావవంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళు తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఇస్రో బృందానికి అభినందనలు: సీఎం చంద్రబాబుశ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశించిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉప్రగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.న్యూఢిల్లీ, డిసెంబర్ 24: శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది.

## తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాలను చలి పులి భయపెడు తోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ో?గ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ో?గ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ో?గ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయ్. చెరులో 8.4, రాజేంద్ర నగర్‌లో 9.5, హయత్ నగర్‌లో 11.6, బేగంపేటలో 12.7 డిగ్రీల అవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి మొదలైతే.. మరుసటి రోజు ఉదయం 10 గంటలవరకు కూడా చలి తగ్గటం లేదు.

# భారత తయారీ రంగాన్ని పూర్తిగా నిరుత్సాహపరిచింది బీజేపీనే



**న్యూ ఢిల్లీ :** భారత్‌లో తయారీ రంగాన్ని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా నిరుత్సాహపరిచిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇటీవల జర్మనీలోని బీఎండబ్ల్యూ ఫ్యాక్టరీ సందర్శనలో భాగంగా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రపంచవ్యాప్తంగా మొబిలిటీ రంగంలో జరుగుతున్న మార్పులు, భారత్‌లో ఉద్యోగాల సృష్టి కోసం అవసరమైన కొత్త వృద్ధి నమూనా గురించి మాట్లాడారు. త్జాజాగా ఈ వీడియోను కాంగ్రెస్ పార్టీ తన ఎక్స్? ఖాతాలో పోస్ట్ చేసింది.‘ఇంధన ఇంజిన్‌ల నుంచి ఎలక్ట్రిక్ మొబిలిటీ వైపు ప్రపంచం వేగంగా మారుతోందని తెలిపారు. ఈ మార్పు ఆటోమొబైల్ పరిశ్రమను పూర్తిగా మలుపుతిప్పుతోంది. ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో చైనా పురోగతి సాధించింది. వేరే రకమైన మొబిలిటీని స్వీకరించడం వల్లే చైనాకు అది సాధ్యమైంది. భారత్? వంటి దేసాలు ఇంకా పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను నిర్మించాల్సి ఉంది. అయినప్పటికీ కొత్త దారిలో ముందుకు వెళ్లే అవకాశం కూడా ఉంది’ అని రాహుల్ గాంధీ తెలిపారుకొద్ది మంది కార్పొరేట్ల చేతుల్లోనే ఆర్థిక శక్తి : రాహుల్ గాంధీభారత్ వంటి దేశాల్లో భారీ స్థాయిలో ఉద్యోగాలు సృష్టించాలంటే తయారీ రంగమే ఒక్కటైన మార్గమని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. అయితే బీజేపీ విధానాల వల్ల తయారీ రంగం వెనక్కి వెళ్లిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శక్తిని కొద్ది మంది పెద్ద కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకరిస్తోంది. అంబానీ, అదానీ వంటి కొద్ది మంది చేతుల్లో శక్తిని కేంద్రీకరిస్తే వారు తయారీపై దృష్టి పెట్టరు. కేవలం ట్రేడింగ్ కంపెనీలు, చైనా ఉత్పత్తులను భారత్‌లో అమ్మడంపైనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. భారత్‌లో వినియోగిస్తున్న చాలా వస్తువులు చైనాలో తయారైనవేనని. మనకు తయారీ సామర్థ్యం ఉంది. జనాభా ఉంది. ఖర్చు నిర్మాణం ఉంది. అయినా మనం తయారీ చేయడం లేదు’ అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# రూ.3 వేల కోట్లు పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే ఇస్తోంది



**హైదరాబాద్ :** పంచాయతీ ఎన్నికలను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయడం వల్లే తెలంగాణ గ్రామాలకు రావాల్సిన నిధులు పూర్తిగా ఆగిపోయాయని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివ ృద్ధి నిలిచిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆయన మండిపడ్డారుగ్రామ పంచాయతీలకు అందాల్సిన నిధుల్లో సుమారు రూ.3 వేల కోట్లు పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం గ్రామాలకు తగిన నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. “కేంద్రం వేల కోట్ల రూపాయలు ఇస్తుంటే, రాష్ట్రం ఇచ్చింది గాడిదగుడ్డు మాత్రమే” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు జరగకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన అనేక అభివ ృద్ధి నిధులు నిలిచిపోయాయని, దీని వల్ల గ్రామాల్లో మౌలిక వసతులు, అభివ ృద్ధి పనులు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. గ్రామ పాలన అస్తవ్యస్తంగా మారిందని ఆరోపించారు. రాజకీయ పరిణామాలపై కూడా రాంచందర్‌రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను కలిపే ప్రయత్నాల్లో ఎంఐఎం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన ఆరోపించారు. భవిష్యత్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు మూడు కలిసి ఎన్నికలకు వెళ్లడం ఖాయమని జోస్యం చెప్పారు. ప్రజలను మభ్యపెట్టేందుకే ఈ రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. అదే సమయంలో ఫిరాయింపుల చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ బహిరంగంగానే ఉల్లంఘించిందని రాంచందర్‌రావు ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను కాంగ్రెస్ తుంగలో తొక్కుతోందని, రాజ్యాంగాన్ని గౌరవించకుండా వ్యవహరిస్తోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గ్రామాల అభివ ృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని, పంచాయతీ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు





**ఖమ్మం :** రాష్ట్ర అభివ ృద్ధిని కాంక్షించి అధికారులకు పూర్తి స్వేఛనే ఇచ్చామని, అయితే ఆ స్వేఛనే దుర్వినియోగం చేస్తూ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం, నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దీని కోసం ‘2047 విజన్ డాక్యుమెంట్’ సిద్ధం చేసినట్లు భట్టి తెలిపారు. సమాజంలో మనుషులే గొప్ప సంపద అని, వారిని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడం ద్వారానే రాష్ట్రం అభివ ృద్ధి చెందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందుకోసం విద్యారంగంపై ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తోందని, విద్యార్థులకు డైట్ మరియు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచామని వివరించారు. నాణ్యమైన ఆహారం, మెరుగైన విద్యను అందించడం ద్వారా విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గ ృహాల్లో అన్ని రకాల వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా కలెక్టర్ మొదలుకొని కింది స్థాయి అధికారుల వరకు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పభుత్వ లేదా ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే, అందుకు సంబంధిత అధికారులనే బాధ్యులను చేస్తామని హెచ్చరించారు.

# తిప్పలు పెడితే రాసుకోండి మిత్తీతో సహా తీర్చేద్దాం



**మెదక్, డిసెంబర్ 24:** సర్పంచ్ ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తూ... బతుకమ్మ చీరలు ఇచ్చిన వారు ఆ చీరలు కట్టుకొని వచ్చి ఓట్లు వేయాలని కోరినట్లు మాజీ మంత్రి హరీష్ అన్నారు. బుధవారం నాడు.. నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన సర్పంచులను హరీష్ రావు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుండాయిజం చేసి పైసలు, సారా పంచి పోలీసులను పెట్టి కాంగ్రెస్ పార్టీ సర్పంచులను గెలిపించుకున్నారని ఆరోపించారు. ఈ ఎన్నిల్లో 4 వేలు మంది బీఆర్ఎస్ సర్పంచులు గెలుపొందారని తెలిపారు. బిడ్డా రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీ ఒక ఉద్యమ పార్టీ అని.. ఆ పార్టీ గుండెలో నుంచి 4 వేల మంది సర్పంచులు మొలకెత్తారన్నారు. ఇప్పుడు ఎంపీటీసీ, జెడ్పీటీసి ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. అయితే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీ భయపడుతోందని వ్యాఖ్యలు చేశారు. రెండు సంవత్సరాలైతే చాలు కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్.. చెత్తను తీసేందుకు ట్రాక్టర్ పెట్టారని.. వీధి వీధినా లైట్లు పెట్టారని తెలిపారు. రెండు సంవత్సరాల తర్వాత గులాబీ జెండా ఎగురుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ ఆడితే ప్రజలకు ఏం వస్తుందని.. తెలంగాణ ప్రజలు త్వరలో రేవంత్‌ను ఫుట్‌బాల్ ఆడుతారంటూ వ్యాఖ్యలు చేశారు. ఫుట్బాల్ మీదున్న ప్రేమ రైతుల మీద లేదన్నారు. యూరియా కావాలంటే యాప్‌లు పెట్టారని..యాప్ ఎందుకు పంట పండించడానికా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు త్వరలో గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల నిర్మాణంపై వెనక్కి తగ్గేదే లేదు




**అమరావతి** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణంపై గత కొన్ని రోజులుగా జరుగుతున్న రాజకీయ దుమారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గట్టి సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో వైద్య విద్యను బలోపేతం చేసే విషయంలో, కొత్త కాలేజీల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అడుగు వెనక్కి వేయబోదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా పీపీపీ విధానంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కొట్టిపారేస్తూ, ప్రజలకు మేలు చేసే ఏ నిర్ణయమైనా ధైర్యంగా తీసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు.అమరావతిలో జరిగిన తాజా సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల టెండర్ల ప్రక్రియలో జాప్యం జరగకుండా వేగంగా ముందుకు వెళ్లాలని సూచించారు. టెండర్లలో పాల్గొనే సంస్థలతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. ముఖ్యంగా ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణానికి సంబంధించి ముందుకొచ్చిన సంస్థతో వెంటనే ఒప్పందాన్ని ఖరారు చేయాలని, పనులు త్వరగా మొదలయ్యేలా చూడాలని ఆదేశించారు.పీపీపీ మోడల్ గురించి వివరిస్తూ.. దేశవ్యాప్తంగా ఈ విధానం ఎంతో విజయవంతంగా కొనసాగుతోందని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రైవేట్ భాగస్వామ్యం ఉండటం వల్ల అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, తద్వారా సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు కూడా నాణ్యమైన వైద్య విద్యను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.మొత్తానికి, మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం తన పంథాను మార్చుకోబోదని ముఖ్యమంత్రి వ్యాఖ్యల ద్వారా స్పష్టమైంది. అభివ ృద్ధి పనుల్లో రాజీ పడే ప్రసక్తే లేదని, ఆలస్యం చేయకుండా పనులు పూర్తి చేయాలని ఆయన అధికారులను గట్టిగా కోరారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర?యంతో రాష్ట్రంలో వైద్య రంగం మరింత విస్తరించడమే కాకుండా, రాబోయే రోజుల్లో కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు వేగవంతం కానుంది.

# బాలికల ఆత్మ రక్షణ కోసం లక్ష్మీభాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ - స్వీయరక్షణ కార్యక్రమం

**- జిల్లా విద్యాశాఖ అధికారి విజయ**



**మెదక్ డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
బాలికల ఆత్మ రక్షణ కోసం లక్ష్మీబాయి ఆత్మ రక్ష ప్రశిక్షణ కార్యక్రమం పై జిల్లా విద్యాశాఖ అధికారి విజయ మాట్లాడుతూమెదక్ జిల్లాలోని మొత్తం 162 పాఠశాలలకు, వాటిలో 133 సెకండరీ, 29 ప్రాథమికోన్నత పాఠశాలలో బాలికల కోసం రాణి లక్ష్మీభాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ స్వీయరక్షణ కార్యక్రమంలో భాగంగా మూడు నెలల డిసెంబర్-2025 నుండి మార్చి-2026 మధ్యన శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హతలు కరాటేలో బ్లాక్ బెల్ట్ సర్టిఫికేట్ కల్గి ఉండాలన్నారు. మహిళా అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. అర్హతలుగల అభ్యర్థులు మెదక్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో 29.12.2025 సాయత్రం 5.00 గం.. లోపు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

# జాము ఎల్లవ్వ కుటుంబానికి 5000 ఆర్థిక సాయం



**మెదక్... రామాయంపేట మండలం డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**రామయంపేట్ మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన జము ఎల్లవ్వ మరణించడం జరిగింది. ఇది తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ మ ృతురాలు కుటుంబానికి 5000 రూపాయలు రాయిలా పూర్ గ్రామ సర్పంచి గట్టు సుశీల చేతుల మీదగా ఆర్థిక సాయం చేశాడు. ఆర్థిక సాయం చేసినందుకు గట్టు ప్రశాంత్ కు క ృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ వార్డు మెంబర్లు మ్యదరి సిద్దరాములు కొంతలపల్లి రాములు కుంటి సునీత శంకర్ బాబు కొంతలపల్లి నరేష్ స్వామి మరియు కుటుంబ సభ్యులు ఆయనతో ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి.





**మెదక్ డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ మండలం గుట్టకింద పల్లి గ్రామానికి చెందిన అయితరాబోయిన చంద్రం ఇటీవల ప్రమాదవశాస్తూ విద్యుత్ షాక్ తో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి బుధవారం గుట్టకిందపల్లి గ్రామానికి చేరుకొని చంద్రం భార్య భవానిని పరమర్శించి, మనోధైర్యాన్ని తెలిపి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్,మెదక్ మాజీ ఎంపీపీ కొత్తపల్లి. కిష్టయ్య,నాయకులు రాములు,రవి సుధాకర్,నాగమల్లు, శేఖలు,శంకరయ్య,పెంటయ్య,ఆగం,యాదగిరి తదితరులు ఉన్నారు.

# క్రిస్మస్ కేకులను పంపిణీ చేసిన అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి



**అమీన్పూర్ డిసెంబర్ 24 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని అమీన్పూర్ మున్సిపల్ డివిజన్ పరిధిలోని చర్చిలకు మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి బుధవారం సాయంత్రం నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేకులను పంపిణీ చేశారు. క్రైస్తవులందరూ ఆనందోత్సాహాలతో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పర్వదినాన్ని నిర్వహించుకోవాలని కోరారు. అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రకళ గోపాల్ , సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, చర్చిల పాస్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

# స్కావెంజర్ల కోసం దరఖాస్తులు ఆహ్వానం



**చేగుంట డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్** మెదక్ జిల్లా, చేగుంట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్కావెంజర్స్ గా పనిచేయుటకు ఆసక్తి గల వారిని ఆహ్వానిస్తున్నట్లు ప్రకటి ంచనైనది. ఈ స్కావెంజర్స్ నియమాకానికి ఏడవ తరగతి చదివిన మహిళలు ఎవరైనా సరే ఈ నెల 29 తేదీలోపు దరఖాస్తు చేసుకోగలరని స్కూల్ యజమాన్యం స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలిపారు.

# శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో హుండీ లెక్కింపు.





**పటాన్చెరు డిసెంబర్ 24 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్చేరు మండల పరిధిలోని శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో లావణ్య, ఆలయ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, ఆలయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టారు. 97 రోజుల కాలానికి సంబంధించిన హుండీ ఆదాయాన్ని లెక్కించగా, జనరల్ హుండీ ద్వారా రూ. 27,20,447, అన్నదాన హుండీ రూపంలో రూ. 1,31,403 లభించినట్లు తెలిపారు. మొత్తం హుండీ ఆదాయం రూ. 28,51,850 గా నమోదైందని ఆలయ అధికారులు వెల్లడించారు. భక్తులు విశేషంగా స్వామివారికి కానుకలు సమర్పించినట్లు పేర్కొన్నారు. గణనాథుని ఆశీస్సులతో ఈ హుండీ ఆదాయాన్ని ఆలయ అభివ ృద్ధి కార్యక్రమాలు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం వినియోగించనున్నట్లు ఆలయ ఈవో లావణ్య తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, జోషి సంతోష్, చంద్రశేఖర్ పంతులు, సతీష్, అయ్యప్ప పంతులు, జగదీశ్వర్ స్వామి, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా, భక్తిశ్రద్ధల మధ్య కొనసాగిందని ఆలయ వర్గాలు తెలిపాయి.

# హవేలిఘన్పూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా శ్వేత కిరణ్ గౌడ్





**మెదక్.. హవేలీ ఘన్పూర్ మండలం డిసెంబర్ 23 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా ముత్తయ్య కోట గ్రామానికి చెందిన శ్వేతా కిరణ్ గౌడ్ ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా గోపాల్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా గుడాల పోశెట్టి ఎన్నికయ్యారు మండలంలో 30 మంది సర్పంచులు ఉండగా అందులో 26 మంది సర్పంచులు శ్వేత కిరణ్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండలంలోని సర్పంచులు నా మీద నమ్మకంతో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావు మరియు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో మండలంలోని గ్రామపంచాయతీల నిధులు తీసుకొచ్చి గ్రామాలను అభివ ృద్ధి పథకంలో నడిపిస్తానని 26 మంది సర్పంచుల మద్దతు ఎల్లప్పుడూ ఉండాలని ఇందుకు సహకరించిన మండల అధ్యక్షుడు లక్కర్ శ్రీనివాస్ యూత్ అధ్యక్షుడు పరశురామ్ గౌడ్ సేరి మహేందర్ రెడ్డి బాలకిషన్ రావుకు క ృతజ్ఞతలు తెలిపారు ఎమ్మెల్యే సహాయంతో పార్టీలకు అతీతంగా గ్రామాల అభివ ృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని నన్ను నమ్మి ఎన్నుకున్న సర్పంచుల గ్రామాలకు నిధులు తీసుకువచ్చి హవేలీ ఘన్పూర్ మండల గ్రామాలను తెలంగాణలో నెంబర్ వన్ గ్రామపంచాయతీ లా మండలం గా ముందుకు తీసుక వెళ్తానని తెలిపారు నా భర్త యువ నాయకుడు ప్రముఖ సంఘ సేవకుడు యువ న్యాయవాది ఇంతకుముందు సర్పంచ్ చేసిన అనుభవం గల వ్యక్తి కాబట్టి వారి అనుభవంతో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ గారి సహకారంతో హవేలి ఘనపూర్ మండలంలోని 30 గ్రామాలను అభివ ృద్ధి పథకంలో నడిపిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్కర్ శ్రీనివాస్ మెదక్ జిల్లా యూత్ అధ్యక్షుడు పరశురామ్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శేరి మహేందర్ రెడ్డి బాలకిషన్ రావు సిరిమల్లె శ్రీనివాస్ వినోద్ వంశీ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజేపీ, కాంగ్రెస్ నాయకులు.

**- బిఆర్ ఎస్ కు జై కొట్టిన అనంతసాగర్..**





**చేగుంట డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం అనంతసాగర్ అమనికి చెందిన సుమారో 100 మంది వివిధ పార్టీల డైరెక్టర్లు చైర్మన్లు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగినది తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలిచిందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను సాకారం చేసి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో సమగ్ర అభివ ృద్ధి సాధించిందని, ముఖ్యంగా గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారాయని అన్నారు. సంక్షేమం, అభివ ృద్ధి రెండింటిని సమన్వయంగా అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కరెంటు కష్టాలతో పాటు సాగు, తాగునీటి గోస తీర్చిన రైతు బాంధవుడు కెసిఆర్ అని పేర్కొన్నారు..ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పనిచేసే పార్టీగా బీఆర్ఎస్పై విశ్వాసం పెరిగి, ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు స్వఛ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని ఆయనహర్షం వ్యక్తం చేశారు. అనంతసాగర్ గ్రామ అభివ ృద్ధికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, గుర్తింపు కల్పిస్తామని, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో గ్రామాల్లో సమస్యలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు. గ్రామాల్లో కరెంట్ సమస్యలు తీవ్రమై నిరంతర విద్యుత్ సరఫరా లేక రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా పల్లె దవాఖానలు నిర్వీర్యంగా మారాయని, సరైన వైద్య సేవలు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పారిశుధ్య లోపాలు పెరిగాయని, గ్రామాల్లో తాగునీటి సమస్యలు కూడా రోజు రోజుకుఅధికమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో గ్రామాలు అభివ ృద్ధి దిశగా నడిచాయని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలన వల్ల మళ్లీ గ్రామాలు వెనక్కి నెట్టబడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ధైర్యంగా పోరాడే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, రాజిరెడ్డి,రాజగోపాల్, మహమ్మద్ ఆలీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



**మెదక్ డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం, సత్యం, శాంతి, సహనం వంటి విలువలను ఆయన బోధనలు మనకు తెలియజేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రతి ఒక్కరిపై ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. అదేవిధంగా, క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలు కాపాడేందుకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. జనసమ్మర్దం అధికంగా ఉండే ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను మోహరించడంతో పాటు నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉందని, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకోరారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి,ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**- చేగుంటలో రాబోయే విద్య సంవత్సరం నుండి డిగ్రీ కళాశాల మంజూరు**

**- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

**- విద్య ద్వారా నే వ్యక్తి జీవితంలో సములమైన మార్పులు జరుగుతాయని కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.**





చేగుంట డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండల కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, విద్య ద్వారానే వ్యక్తులలో సమూల మార్పులు జరుగుతాయి అన్నారు. చేగుంట గ్రామపంచాయతీకి కొత్త భవనం,చేగుంట మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. మొత్తం 38 మందికి గాను 3,804,408 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలైతున్నాయి అన్నారు. అర్హత గల వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు .వచ్చేసంవత్సరానికి నియోజకవర్గానికి మరో 3,500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.పోయిన విద్యా సంవత్సరానికి 50,000 మంది టీచర్లను భర్తీ చేశామని, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల కరెంటు, సన్న బియ్యం లాంటి మహత్తర కార్యక్రమాలు అమలవుతున్నాయిఅన్నారు. పింఛన్ల పెంపు విషయంలో ముఖ్యమంత్రి గారితో నిన్న సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.త్వరలోనే పింఛన్ల పెంపు కార్యక్రమం మొదలవుతుందన్నారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు, పేదింటి ఆడపిల్లలకు ఉపయోగపడాలని గత ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిం దన్నారు. గ్రామాల్లో సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి నిధులు మంజూరు చేయాలని తెలిపారు. ఇటీవల కురిసిన బారి వర్షాలకు పల్లెల్లో, తండాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు ,కరెంటు సమస్యలు, మంచినీటి సమస్యలు అంగన్వాడి సమస్యలు ఉన్నాయని, దుబ్బాక నియోజకవర్గం కోసం ప్రత్యక్ష సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రికి వివరించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ,శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది.అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రరెడ్డి, చేగుంటతాసిల్దార్ శివ ప్రసాద్, ఎంపీడీవో చిన్నారెడ్డి,చేగుంటఆర్ ఐ జై భారత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ కుమార్,సర్పంచులు స్రవంతి, సాయి కుమార్ గౌడ్, నర్సింలు, నవీన్ కుమార్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు పాల్గొనడం జరిగినది.

# క్రిస్మస్ పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలి

**- మెదక్? జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

యేసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్? పర్వదినాన్ని ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మెదక్? జిల్లా కలెక్టర్? రాహుల్? రాజ్? అన్నారు. గురువారం క్రిస్మస్? పండగను పురస్కరించుకొని కలెక్టర్? రాహుల్? రాజ్? క్రిస్టియన్? సోదరులు, సోదరీమణులకు క్రిస్మస్? శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవులు జరుపుకొనే పండగ క్రిస్మస్?ను ఎంతో పవిత్రంగా భావిస్తారని... క్రీస్తు కరుణామయుడుగా, దయామయుడుగా ఆయన అందరి ఆరాధనలు అందుకుంటున్నారని కలెక్టర్ తెలిపారు. అలాగే సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమా గుణం కలిగి ఉండటమే యేసుక్రీస్తు అందరికి ప్రబోధించారని దీనిని అనుసరించాలని కలెక్టర్? రాహుల్? రాజ్? కోరారు. క్రిస్మస్? పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్? ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మెదక్? జిల్లా ప్రజలందరికీ కలెక్టర్? రాహుల్? రాజ్? క్రిస్మస్? శుభాకాంక్షలు తెలిపారు.

# మెదక్ జిల్లాలో చర్చిలలో ఫీస్ట్ సెలబ్రేషన్స్‌కు రూ.34 లక్షలు మంజూరు కలెక్టర్



మెదక్ డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి

జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో నిధులు మంజూరు చేసిన ప్రభుత్వంమెదక్ జిల్లా కలెక్టర్? రాహుల్? రాజ్?క్రిస్మస్? పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెదక్? జిల్లాలోని ఆయా చర్చిలలో ఫీస్ట్? సెలబ్రేషన్స్? నిర్వహించుకోవడానికి రూ. 34 లక్షలు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్? రాహుల్? రాజ్? అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్? పండగను పురస్కరించుకొని మెదక్? జిల్లాలోని మెదక్?, నర్సాపూర్? నియోజకవర్గాల్లోని చర్చిలకు సెలబ్రేషన్? నిర్వహించుకోవడానికి ఒక్కో నియోజకవర్గానికి రూ.2 లక్షల చొప్పున రెండు నియోజకవర్గాలకు కలిపి రూ.4 లక్షలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే మెదక్?, నర్సాపూర్? నియోజకవర్గాల్లోని వంద చర్చిలకు ఒక్కో చర్చికి రూ.30 వేల చొప్పున రూ. 30 లక్షలు మంజూరు చేసినట్లు ఆ నిధులను ఆయా చర్చిలకు అందచేసినట్లు కలెక్టర్? రాహుల్? రాజ్? తెలిపారు. ప్రభుత్వం అందచేసిన నిధులతో చర్చిలలో ఫీస్ట్? సెలబ్రేషన్స్? నిర్వహించుకోవాలని కలెక్టర్? రాహుల్? రాజ్? కోరారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో బహిరంగ వేలం

**- మొత్తం ఆదాయం రూ.42,25,555**





అమీన్పూర్ డిసెంబర్ 24 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్పూర్ జిహెచ్ఎంసి బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం ప్రాంగణంలో బహిరంగ వేలం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేలాన్ని దేవస్థానం ఈవో శశిధర్ గుప్తా, చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, మొత్తం రూ.42,25,555 ఆదాయం లభించింది.

వివరాలు ఇలా ఉన్నాయి:

కొబ్బరికాయల వేలం రూ.11,05,000లకు శ్రీకాంత్ రెడ్డి దక్కించుకున్నారు.

లడ్డు, పులిహోర వేలం రూ.9,90,000లకు చంద్రశేఖర్ దక్కించుకున్నారు.

కొబ్బరి చిప్పల వేలం రూ.2,55,000లకు రామారావు దక్కించుకున్నారు.

జాయింట్ వీల్ వేలం రూ.17,25,000లకు రత్నం దక్కించుకున్నారు.

థాయ్ బజార్ వేలం రూ.1,50,555లకు నరసింహ చారి దక్కించుకున్నారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, సోమేశ్, శివకుమార్‌తో పాటు ధర్మకర్త మండలి సభ్యులు చంద్రశేఖర్, లక్ష్మీకాంతరావు, నిర్మల రమేష్ యాదవ్, ఎల్లయ్య, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్, కుమ్మరి మహేష్, దీపక్ గౌడ్, దేవాదాయ శాఖ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# వడియారం గ్రామ సర్పంచ్ సాయి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామి కి వినతి పత్రం



చేగుంట డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం వడియారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు కార్మిక శాఖ మంత్రి జి వివేక్ వెంకటస్వామి కి వడియారం గ్రామంలో ఉన్న సమస్యల గురించి వినతి పత్రం ఇచ్చారు. మంత్రి స్పందించి మీరు కోరినవి అన్ని అతి తొందరలోనే మంజూరు చేయిస్తాను అని హామీ ఇచ్చారు. నూతన పాలకవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయికుమార్ గౌడ్,ఉప సర్పంచ్ నాగరాజు, వార్డు సభ్యులు పాల్గొనడం జరిగినది.

# క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ

**అమీన్ పూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి సూచించారు.**





అమీన్పూర్ డిసెంబర్ 24 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని అమీన్పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని 70 చర్చీలకు పటా చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాటా శ్రీనివాస్ గౌడ్ సూచనల మేరకు మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతిఒక్కరూ ఆచరించాలన్నారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు. అమీన్ పూర్ జీహెచ్ఎంసీగా ఏర్పడ్డాక మొదటి పండగ క్రిస్మస్ రావడం, జీహెచ్ఎంసీ పరిధిలోని 70 చర్చిలకు క్రిస్మస్ కేకులను ఫాస్టర్ల ద్వారా పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మున్నా, మన్నే రవీందర్, మహేష్, ప్రవీణ్ ఈశ్వర్ రెడ్డి, చుక్కా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కృష? యాదవ్, శ్రీధర్, క ృష? గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చర్చిల ఫాస్టర్లు పాల్గొన్నారు.

# జలాశయాల గణన పై మండల ఎన్యూమరేటర్లకు శిక్షణ

చేగుంట డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్





చేగుంటతాసిల్దార్ కార్యాలయంలో బుధవారం రోజున ఏడవ చిన్న నీటి వనరుల గణన మరియు రెండవ జలాశయాల గణన పై మండల ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తాసిల్దార్ కే శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ వ్యవసాయానికి నీటి నిర్వహణ కీలకమైన అంశం పరిమిత నీటి లభ్యతను ద ృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న నీటి వనరులను సరైన రీతిలో వినియోగించుకోవడం కోసం చిన్న నీటి వనరుల రంగంలో సమగ్రమైన, విశ్వసనీయమైన డాటా బేస్ ను రూపొందించడమే ఈ సర్వే యొక్క ప్రధాన లక్ష్యం అని తెలిపారు.ఎంపీడీవో చిన్నారెడ్డి మాట్లాడుతూ జలాశయాలు, భూగర్భ జల వనరులకు సంబంధించిన ఖచ్చితమైన వివరాలను మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయాలని సూచించారు, అలాగే ఏపీఓ శ్వేత మాట్లాడుతూ ఈ సర్వేను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సూచించారు. ఏన్యుమరేటర్లకు మండల ప్రణాళిక గణాంక అధికారి ఆర్ భూమేష్ శిక్షణ ఇవ్వడం జరిగింది.

# విజయవంతంగా ముగిసిన సాంస్కృతిక ఉత్సవం

- గీతంలో ఆర్ట్ స్కేప్-25 పేరిట మూడు రోజుల వేడుకలు
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు







**పటాన్చెరు డిసెంబర్ 24 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో న ృత్యం, సంగీతం, ద ృశ్య కళలను వేడుకగా జరుపుకునే మూడు రోజుల సాంస్కృతిక ఉత్సవం 'ఆర్ట్ స్కేప్-25'ను విజయవంతంగా నిర్వహించారు. జీఎస్ హెచ్ఎస్ డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, లలిత, ప్రదర్శన కళల విభాగాధిపతి డాక్టర్ లలిత సింధూరిల సమక్షంలో ఈ ఉత్సవాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు ప్రారంభించారు.మొదటి రోజు విద్వాన్ డి.శ్రీనివాస్ 'డివైన్ స్ట్రింగ్స్' పేరిట నిర్వహించిన వీణా కచేరీ మంత్రముగ్ధులను చేసి, శుభారంభాన్ని అందించింది. ముత్తుస్వామి దీక్షితార్ స్వరపరిచిన 'మహాగణపతిం' కీర్తనతో ప్రారంభమై, ఒక శుభప్రదమైన, ఉత్తేజకరమైన వాతావరణాన్ని నెలకొల్పింది. దీని తరువాత త్యాగరాజ ప్రసిద్ధ కీర్తనలైన 'బ్రోవభారమా', 'నగుమోము'లను ఆలపించారు. ఇవి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కచేరీకి వయోలిన్ పై దినకర్, మ ృదంగంపై రామక ృష?, ఘటంపై చంద్రకాంత్ సహకారం అందించి, ఈ ప్రదర్శనకు మరింత వన్నె తెచ్చారు.రెండవ రోజు, విద్వాన్ ఆనందు మురళి కరా?టక గాత్ర కచేరీతో ప్రారంభమైంది. ఆయన గంభీర నటరాగంలో డాక్టర్ ఎం.బాలమురళీక ృష? స్వరపరిచిన పడవవర?ంతో కచేరీని ప్రారంభించారు. వివిధ వాగ్గేయకారుల కూర్పులను ప్రదర్శిస్తూ, ఆయన శైలీపరమైన బహుముఖ ప్రజ్ఞను, సంగీత గాంభీర్యాన్ని ప్రదర్శించారు. సదాబహార్ 'హరివరాసనం'తో ముగిసి, శాశ్వత ముద్ర వేసింది. మ ృదంగంపై విద్వాన్ టి.పి.బాలసుబ్రహ్మణ్యన్, వయోలిన్ పై విద్వాన్ కౌండిన్య ఆయనకు సహకరించారు.దీని తరువాత, విద్వాన్ అంజు అరవింద్ అందించిన మనోహరమైన భరతనాట్య ప్రదర్శన జరిగింది. ఆమె ప్రధాన అంశంగా 'నవరసమోహన'ను, ఆ తరువాత 'శ్రీరామచంద్ర క ృపాలు' భజనను ప్రదర్శించారు. ఆమె భావప్రకటనతో కూడిన అభినయం, లయబద్ధమైన నైపుణ్యం ఎంతగానో ప్రశంసలందుకున్నాయి. ఈ ప్రదర్శన పూర్వి రాగంలో తిల్లనాతో ముగిసి, ప్రేక్షకుల కరతాళ ధ్వనులు అందుకుంది. చివరి రోజు, దరా ేసోదరీమణులు- విద్వాన్ హరిణి, విద్వాన్ మ ృదురవళి అందించిన హ ృద్యమైన నేపథ్య గాత్ర ప్రదర్శనతో ప్రారంభమైంది. వారి ప్రదర్శన స్పష్టత, సౌందర్యాత్మక ఆకర్షణతో విభిన్న సంగీత ప్రక్రియలను ఆవిష్కరించింది. వారితో పాటు తబలాపై విద్వత్ సాయి కిరణ్, వేణువు-కీబోర్డుపై విద్వత్ సాయి రాఘవ సహకారం అందించారు.విద్వత్ పి.బి.వైష?వి ఉత్సాహభరితమైన కూచిపూడి కచేరీతో ఆర్ట్ స్కేప్-25 ముగిసింది. ఆమె తిరుప్పావైని ప్రార్థనా రచనగా ప్రారంభించి, తరంగం ప్రధాన అంశంగా వ్యక్తీకరణతో కథ చెప్పడం ప్రేక్షకులను ఆకర్షించింది.కళాత్మక నైపుణ్యం, ఉత్సాహభరితమైన వేడుకగా ఆర్ట్ స్కేప్-25 నిలిచింది. విద్యార్థులలో సాంస్క ృతిక వారసత్వం, స ృజనాత్మక వ్యక్తీక రణను ప్రోత్సహించడంలో గీతం యొక్క నిబద్ధతను చాటిచెప్పింది.

# ముంబయి మేయర్ పీఠం మాదే'- 20 ఏళ్ల తర్వాత ఏకమైన ఠాక్రే సోదరులు



**మహారాష్ట్ర :** రాజకీయాల్లో కీలక పరిణామం జరిగింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఠాక్రే సోదరులు ఏకమయ్యారు. ముంబయిలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఉద్ధవ్-రాజ్‌ఠాక్రేలు జనవరి 15న జరిగే బృహన్ ముంబయి మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని అధికారికంగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. దేశ ఆర్థిక రాజధాని ముంబయి మేయర్ పదవి తమదేనని శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన అధినేత రాజ్‌ఠాక్రేలు ధీమా వ్యక్తంచే శారు.అదే రోజు జరిగే నాశిక్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల కోసం ఇప్పటికే రెండు పార్టీల మధ్య స్థానాల సర్దుబాటు చర్చలు పూర్తయ్యాయని 20 ఏళ్ల తర్వాత ఒక్కటైన ఠాక్రే సోదరులు ప్రకటిం చారు. త్వరలో ముంబయికి తమ పార్టీల నుంచి మరాఠీ మేయర్ రాబోతున్నారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇచ్చిన బటేంగే తో కాటేంగే నినాదాన్ని జపించిన ఉద్ధవ్‌ఠాక్రే, ఐక్యత లోపిస్తే పరిస్థితి వినాశకరంగా ఉంటుందని వ్యాఖ్యానించారు. శిందే-శివసేన-బీజేపీలతో అసంతృప్తిగా ఉన్న నేతలంతా తిరిగి తమ పార్టీల్లో చేరాలని రాజ్‌ఠాక్రే పిలుపునిచ్చారు. 2005లో శివసేన అధినేత బాల్‌ఠాక్రే బతికి ఉన్నప్పుడు ఉద్ధవ్, రాజ్‌లు విడిపోయారు. శివసేన నుంచి బయటికి వచ్చిన రాజ్ మహారాష్ట్ర నవనిర్మాణ్ సేనను స్థాపించారు. 20 ఏళ్ల తర్వాత మళ్లీ వారిద్దరు ఒక్కడవడం మహారాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది

# నూతన పాలకవర్గాన్ని సన్మానించిన 14 వ వార్డ్ మెంబెర్ ఆకుల సుఖేందర్ మరియు కాలనీ వాసులు

**చేగుంట డిసెంబర్ 24 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం, చేగుంట పట్టణ కేంద్రంలో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఎన్జీవోస్ కాలనీవాసులు వారిని హ ృదయపూర్వక ఆహ్వానించి ఘనంగా సన్మానించడం అయినది. మొదటగా కాలనీవాసులు సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ లను శాలువాతో సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. తనంతరం ఉపసర్పంచ్ మొహమ్మద్ రఫీక్, 14 వార్డ్ సభ్యులు లను కూడా శాలువాతో సన్మానం చేసి జ్ఞాపికను అందజేసినారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు సభ్యుడు అయినటువంటి ఆకుల సుఖేందర్ మాట్లాడుతూ మా కాలనీలో సరైనటువంటి సిసి రోడ్లు మోరి ల నిర్మాణం కోసం, నీటి వసతులకు సర్పంచ్ తో కలిసి కలిసికట్టుగా కాలనిని అభివ ృద్ధి చేస్తానని తెలిపినారు. ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ చేగుంట గ్రామ ప్రజలను ఇబ్బంది పెడుతున్న కోతులు ముఖ్యంగా మహిళలు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారని కావున కోతులను పట్టిస్తానని మాట ఇచ్చినారు. సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్ మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధి కోసం ఎల్లవేళలా క ృషి చేస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ కాలనీవాసులు అందరూ పాల్గొన్నారు.





# హిందువులు కనీసం నలుగురు పిల్లలను కనాలి అప్పుడే వారి కుట్రలను తిప్పికొట్టగలం



బీజేపీ నేత, అమరావతి మాజీ ఎంపీ నవనీత్ రాణా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హిందువులు కనీసం ముగ్గురు లేదా నలుగురు పిల్లలకు జన్మనివ్వాలని సూచించారు. ఎక్కువ మంది పిల్లలను కని హిందుస్థాన్‌ను పాకిస్థాన్‌గా మార్చాలని చూస్తున్న కొంతమంది కుట్రలను తిప్పికొట్టాలని ఆమె అన్నారు. "హిందువలందరికీ నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. కొంతమంది బహిరంగంగానే నాకు నలుగురు భార్యలు, 19 మంది పిల్లలు ఉన్నారని చెబుతున్నారు. మనం కూడా కనీసం ముగ్గురు లేదా నలుగురు పిల్లలకు జన్మనివ్వాలి. ఆయన మౌలానా లేదా మరెవరో నాకు తెలియదు. కానీ, అతడు నాకు నలుగురు భార్యలు, 19 మంది పిల్లలు ఉన్నారని చెప్పాడు. వారు అధిక సంఖ్యలో పిల్లల్ని కని హిందుస్థాన్‌ను పాకిస్థాన్‌గా మార్చాలని చూస్తున్నారు. ఇలాంటి సమయంలో మరి మనమెందుకు ఒకే పిల్లాడికే పరిమతమవ్వాలి. మనం కూడా ముగ్గురు లేదా నలుగురు పిల్లలను కనాలి" అని అన్నారు.

# ఢిల్లీలో మూడు రోజులు ఉంటే అలర్జీలు వచ్చాయి

దేశంలో అత్యంత కాలుష్య నగరాల్లో దేశరాజధాని ఢిల్లీ మొదటి స్థానంలో ఉంటుంది. అక్కడ ఏటా శీతాకాలం సమయంలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరస్థాయిలో ఉంటాయి. ఈ నేపథ్య ంలో ఢిల్లీలో వాయు కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మూడు రోజులు ఢిల్లీలో ఉంటే.. కాలుష్యం కారణంగా అలర్జీలు వచ్చాయని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొని మాట్లాడారు. ఢిల్లీలో తీవ్ర కాలుష్యానికి 40 శాతం రవాణా రంగమే కారణమని అంగీకరించారు. 'నేను రవాణా శాఖ మంత్రి ని. 40 శాతం కాలుష్యానికి రవాణా రంగమే కారణం' అని తెలిపారు.'ఇది ఎలాంటి జాతీయవాదం..? శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కాలుష్యం పెరుగుతోంది. శిలాజ ఇంధన వినియోగాన్ని మనం తగ్గించలేమా..? సున్నా కాలుష్యానికి దారితీసే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ శక్తితో నడిచే వాహనా లను మనం ఎందుకు ప్రోత్సహించలేము..?' అని నితిన్ గడ్కరీ ప్రశ్నించారు. శిలాజ ఇంధనాల్ని దిగుమతి చేసుకోవడానికి ఏటా రూ.22 లక్షల కోట్ల ఖర్చు అవుతోందని.. ఇది ఆర్థిక భారమని చెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్, హైడ్రోజన్ వాహనా ల వైపు మళ్లాలని సూచించారు.ఢిల్లీలో నేను ఉండలేను.కాగా, ఢిల్లీ కాలుష్యంపై గడ్కరీ గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలే చేసిన విషయం తెలిసిందే. తాను రాజధాని నగరంలో రెండు లేదా మూడు రోజులకంటే ఎక్కువ ఉండలేనని అన్నారు. ఢిల్లీకి వస్తే.. ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అనే ఉంటుందని వ్యాఖ్యానించారు. 'నేను ఢిల్లీలో రెండు లేదా మూడు రోజులు మాత్రమే ఉండగలను. అంతకుమించి ఉండటం నావల్ల కాదు. ఢిల్లీలో అడుగుపెట్టగానే ఎప్పుడు వెళ్లిపోదామా అనే ఉంటుంది. అందుకే నేను వచ్చేటప్పుడే రిటర్న్ టికెట్స్ కూడా బుక్ చేసుకుంటాను. ప్రజలు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించాలి. ఢిల్లీలో కాలు ష్యం కారణంగా సాధారణ ప్రజల ఆయుర్దాయం తగ్గింది. వాహ నాలకు వినియోగించే శిలాజ ఇంధనాల వల్ల కలిగే కాలుష్యాన్ని


# ఎయిర్ ప్యూరిఫయర్‌పై జీఎస్టీ తగ్గించండి



**న్యూఢిల్లీ:** ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం ఉన్న విషయం తెలిసిందే. అయితే ఎయిర్ ప్యూరిఫయర్‌లపై జీఎస్టీ తగ్గించకపోవడం పట్ల ఢిల్లీ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. వాయు నాణ్యతను దృష్టిలో పెట్టుకుని, దానిని ఎమర్జెన్సీగా భావించి ఎయిర్ ప్యూరిఫయర్లపై పన్నులు తగ్గించాలని కోర్టు కోరింది. చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జ్టిస్ తుషార్ రావు గేదెలతో కూడిన ధర్మాసనం ఈ కేసులో వాదనలు చేపట్టింది. ఎయిర్ ప్యూరిఫయర్లను మెడికల్ డివైస్‌లుగాభావించి, వాటిపై ఉన్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి చేర్చాలని కోర్టులో పిల్ వేశారు. అయితే ఈ అంశంలో ఏమీ చేయలేకపోవడంతో ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రతి పౌరుడికి స్వచ్ఛమైన గాలి కావాలని, కానీ అధికారులు నాణ్యమైన గాలిని అందివ్వలేకపోతున్నట్లు ధర్మాసనం పేర్కొన్నది. ప్రతి రోజు మనిషి సగటున 21వేల సార్లు శ్వాస పీల్చుకుంటారని అంటే అన్ని సార్లు వాయువు పీలిస్తే దాని వల్ల ఎంత హాని జరుగుతుందో అంచనా వేసుకోవానల్నారు. కపిల్ మదన్ అనే వ్యక్తి ఈ పిటీషన్ వేశారు. తీవ్ర సంక్షోభం వేళ ఎయిర్ ప్యూరిఫయర్లను లగ్జరీ ఐటమ్‌లుగా భావించవద్దు అన్నారు.

# ఎల్వీఎం3-ఎం6 మిషన్ విజయవంతం కక్ష్యలోకి బ్లూబర్డ్ బ్లాక్-2 శాటిలైట్

**శ్రీహరికోట:** కమర్షియల్ మిషన్‌ను ఇస్రో విజయవంతంగా నిర్వహించింది. ఇవాళ ఉదయం అమెరికాకు చెందిన కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూబర్డ్ బ్లాక్-2(%దీశ్రీబవదీఅతీఏ దీశ్రీశీఛిని%-2)ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. ఎల్‌వీఎం3-ఎం6 భారీ రాకెట్ ద్వారా ఆ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. 24 గంటల కౌంట్‌డౌన్ ముగియగానే ఇవాళ ఉదయం ఉదయం 8.55 నిమిషాలకు ఎల్వీఎం3 రాకెట్ దూసుకెళ్లింది. ఆ రాకెట్ సుమారు 43.5 మీటర్ల పొడుగు ఉన్నది. దానికి ఎస్200 సాలిడ్ బూస్టర్లు ఉన్నాయి. శ్రీహరికోటలోని రెండోవ లాంచ్ ప్యాడ్ నుంచి దీన్ని ప్రయోగించారు. అంతరిక్ష కేంద్రం నుంచి ఎగిరిన సుమారు 15 నిమిషాల తర్వాత శాటిలైట్ విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశించింది. సుమారు 520 కిలోమీటర్ల ఎత్తులో ఆ కక్ష్య ఉన్నట్లు ఇస్రో చెప్పింది.న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్(ఎన్ఎస్ఐఎల్), అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్‌మొబైల్ మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా బ్లూబర్డ్ శాటిలైట్‌ను ప్రయోగించారు. లో ఎర్త్ ఆర్బిట్‌లో బ్లూబర్డ్ శాటిలైట్ విహరించనున్నది. మొబైల్ సర్వీసులు అందించేదుకు ఈ శాటిలైట్‌ను ప్రయోగించారు. 4జీ, 5జీ వాయిస్, వీడియో కాల్స్, టెక్స్ట్‌లు, స్ట్రీమింగ్, డేటా ఎప్పుడైనా, ఎక్కడైనా ఈ శాటిలైట్ ద్వారా అందించనున్నారు. లో ఎర్త్ ఆర్బిట్‌లో మోహరించిన అతిపెద్ద కమర్షియల్ కమ్యూనిషేన్ శాటిలైట్‌గా దీన్ని గుర్తిస్తున్నారు.విజయవంతంగా శాటిలైట్ పరీక్ష చేపట్టిన ఇస్రో బృందంపై కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రశంసలు కురిపించారు.రాకెట్ నిప్పులు చిమ్ముతూ ఆకాశంలోకి దూసుకెళ్లిన కేవలం 15 నిమిషాల్లోనే, మూడు దశలను విజయవంతంగా పూర్తి చేసుకుని ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చింది. సుమారు 6,100 కిలోల బరువున్న ఈ భారీ ఉపగ్రహాన్ని మోసుకెళ్లడం ద్వారా, ఇస్రో తన రాకెట్ సామర్థ్యాన్ని ప్రపంచానికి మరోసారి చాటిచెప్పింది.అమెరికాకు చెందిన ప్రయోగం విజయవంతం కావడంతో శ్రీహరికోటలో పండుగ వాతావరణం నెలకొంది. శాస్త్రవేత్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకు న్నారు. వాణిజ్యపరంగా అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించి, ప్రపంచ దేశాల ద ృష్టిని ఆకర్షించడంలో ఇస్రో సఫలీక ృతమైంది. స్పేస్ మొబైల్ సంస్థ రూపొందించిన ఈ ఉపగ్రహం సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది:హై-స్పీడ్ కనెక్టివిటీ: ఇది నేరుగా మొబైల్ ఫోన్లకు స్పేస్ బేస్డ్ సెల్యులార్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందిస్తుంది. సేవలు: మారుమూల ప్రాంతాల్లో సైతం అదు ుతేమైన వాయిస్ కాల్స్, వీడియో కాల్స్, మెసేజ్‌లు మరియు డేటా సేవలను పొందవచ్చు. బహుళ ప్రయోజనాలు: వాణిజ్య అవసరాలతో పాటు ప్రభుత్వ అనుబంధ అప్లికేషన్లకు కూడా ఇది మద్దతు ఇచ్చేలా డిజైన్ చేయబడింది.భారీ ఉపగ్రహాలను కచ్చితత్వంతో కక్ష్యలోకి ప్రవేశపెట్టడంలో ఇస్రోకు సాటిలేదని ఈ ప్రయోగం మరోసారి నిరూపించింది. ప్రధాని మోదీ విజన్‌ను సక్రమంగా నిర్వర్తిస్తున్నారని ఇస్రోను మెచ్చుకున్నారు. ఒక విజయం తర్వాత మరో విజయాన్ని నమోదు చేస్తూ అంతరిక్ష టెక్నాలజీ రంగంలో భారత సామర్థ్యాన్ని చాటుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.



# రూ.12,015 కోట్లతో ఢిల్లీ మెట్రో విస్తరణ



**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ మెట్రో ఫేజ్ 5(ఏ) విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.12,015 కోట్లు కేటాయించారు. 13 కొత్త స్టేషన్లను కలుపుతూ 16 కిలోమీటర్ల మేరకు ఈ విస్తరణ పనులు చేపడతారు. దీంతో రాబోయే మూడేళ్లలో ఈ ర్యాపిడ్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ 400 కిలోమీటర్ల మార్క్‌ను చేరనుంది. ఫేజ్ 5 (ఏ)లో భాగంగా 16 కిలోమీటర్ల మేర 3 నూతన కారిడార్లను ఢిల్లీ మెట్రో కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) నిర్మించనున్నట్టు కేబినెట్ సమావేశానంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. ఢిల్లీ మెట్రో చరిత్రలో ఇదొక మైలురాయని చెప్పారు. ఈ ప్రాజెక్టుతో 33,000 టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించవచ్చని, రాబోయే మూడేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఢిల్లీ మెట్రో ఆపరేషనల్ లెంగ్త్ 400 కిలోమీటర్లను అధిగమిస్తుందని, ప్రపంచంలోనే అతి పెద్ద అర్బన్ రైల్ నెట్‌వర్క్‌గా నిలుస్తుందని వివరించారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..